సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 10 ఏప్రిల్ 2024 | పేజీలు 08



హెచ్చరిక బోర్డులు తొలగిస్తాం

# ఏమి చేసుకుంటారో చేసుకోండి

**గంటలోనే హెచ్చరిక బోర్డులు తొలగింపు?... రెండోసారి హెచ్చరిక బోర్డులు తొలగించిన రియాల్టర్లు**

**1.5 కోట్ల విలువ చేసే సీలింగ్ భూమిని కాపాడే దిక్కెవరు**

**ముడుపులు అందుకున్న వారిలో ఎవరి వాటా ఎంతని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:**ప్రభుత్వ భూమిని ఆక్రమించు కున్న రియాల్టర్లు రెవెన్యూ సిబ్బంది ఎన్నిసార్లు హెచ్చరిక బోర్డులు పెట్టిన తొలగిస్తాం ఏమి చేసుకుంటారో చేసుకోండి అన్నట్టుగా రెండోసారి హెచ్చరిక బోర్డులను తొలగిం చారు .మండలంలోని తాల్వాయిపాడు గ్రామం నందు టాపే షోరూమ్ వెనక భాగమున్న స్వర్ణముఖి నది తీరంలో నాయుడుపేట పట్టణానికి చెందిన కొంతమంది రియాల్టర్లు ఎలాంటి అనుమతు లేకుండా సర్వే నెంబర్ 74 లో 19 సెంట్లు 1.5 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని రోడ్లు ఏర్పాటు చేశారు. ఈ విషయమై స్థానికులు గతంలో కలెక్టర్ తాసిల్దార్‌కి ఫిర్యాదు చేయగా మొదటిసారి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. చేసిన గంటల వ్యవధిలోనే హెచ్చరిక బోర్డులను రియాల్టర్లు తొలగించారు. మొదటిసారి హెచ్చరిక బోర్డులు తొలగించినప్పుడు అప్పట్లో రెవెన్యూ సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోలేదు దీని ద్వారా రియాల్టర్ల దగ్గర ఎంత ముడుపులు తీసుకున్నారని ఎవరి వాటా ఎంతని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.అయితే ఈ విషయమై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో అప్పట్లో రెవెన్యూ అధికారులు సర్వే చేసి వెంచర్ లో 19 సెంట్లు సీలింగ్ భూములు ఉన్నట్లు గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు పెట్టారు. అయితే టిడిపి రియాల్టర్‌తో లోపాయికారి ఒప్పందం వల్ల లక్షల్లో ముడుపులు అందుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అందువల్లే హెచ్చరిక బోర్డులు తొలగించినప్పటికీ రియాల్టర్లపై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు అంటున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన రియాల్టర్ గ్రామస్థాయి నుండి మండల స్థాయి అధికారులు అందరికీ తమదైన శైలిలో ముడుపులు అందించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందులో ఓ ప్రజా ప్రతినిధి మధ్యవర్తృత్వం చేసి తాను కూడా లక్షల్లో లబ్ది పొందినట్లు తెలుస్తుంది.

మిగతా 2లో

# ప్రత్యేక హెూదా వాగ్దానం ఏమైంది.?

**- ఇచ్చిన హామీలు నెరవేర్చకే తయలాలతో ఓటు కోసం పిట్లు**

**- రాష్ట్రంలో కుర్చీ కోసం రెండు కుటుంబాల పోటీ**

**- లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు విజయ్ కుమార్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మళ్ళీ అధికారం కోసం ప్రయత్నం చేస్తున్న టిడిపి, వైసిపి బిజెపి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేని ఈ పార్టీలు ప్రజలను ఏ విధంగా ఓట్లు అడుగుతారని, దీనిపై ప్రజలు ఆలోచనతో ఓటు వేయాలని మాజీ ఐఏఎస్ అధికారి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు విజయ్ కుమార్ కోరారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చితే తాయిలాలు అవసరం లేదని, చేసిన మేలును గుర్తుపెట్టుకుని ప్రజలు చేసిన వాగ్దానాన్ని చెబుతూ ఓట్లు అడగొచ్చున్నారు. కానీ పాలనాదక్షితలేని టిడిపి, సరైన పరిపాలన అందించని వైసిపి, ఇచ్చిన వాగ్దానాలను

మిగతా 2లో

## తిరుచి వాహనంపై ఊరేగిన వేణుగోపాలుడు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో తెలుగు సంవత్సరాది పురస్కరించుకొని ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ మేల్కొల్పి, శుద్ధి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, మొదటి గంట, సర్వదర్శనం, ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు ,తేనె, చందనం, హరిద్రవం, పసుపు, కూడిన తిరుమంజం నిర్వహించి ఉచ్చర్ల సమర్పించారు. సర్వదర్శనం, మధ్యాహ్నం ఆలయం వద్ద గుంటూరుకు చెందిన శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద ఉత్సవర్ల సమర్పణ, వేద పండితుల నడుమ ఉగాది ఆస్థానం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులు తిరుచి వాహనంపై సర్వాంగ

మిగతా 2 లో

# శ్రీకాళహస్తి వాయు లింగేశ్వరని దర్శనం సర్వపాపహరణం

**శుఖ బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతి శ్రీ విద్య సరూప నందగిరి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శుఖ బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి వాయు లింగేశ్వరుని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. శుఖ బ్రహ్మసమ పీఠాధిపతి శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి శ్రీకాళహస్తి ఆల యానికి విచ్చేయగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్య ంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతి శ్రీ విద్య స్వరూపానందగిరి స్వామి అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. దర్శనానంతరం భక్తులకు స్వామి ఆశీర్వచనాలు ఇచ్చారు. వాయు లింగేశ్వరుడిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలుగుతాయి అని, క్రోధి నామ సంవత్సర శివుడి తత్వంలో ఉన్న క్రోదంను హరించి లోకానికి మేలు చేయడమేనని, భగవంతుని ఆశీస్సులతో సకల లోకాలకు శుభాలు కలుగుతాయని స్వామీజీ అన్నారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని పీఠాధిపతికి బహుకరించి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ అధికారులు, స్థానిక ఆశ్రమ మెంబర్లు పాల్గొన్నారు.

# మార్పుతో జనసెన జెండా ఎగరడం ఖాయం

**- ఆధ్యాత్మిక నగరాన్ని అసాంఘిక నగరంగా మార్చారు**

**- జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఉగాది శ్రవణంలో పాల్గొన్న ఆరణి కుటుంబం**

**- నగర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన .. ఎన్డీప కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**క్రోధి నామ తెలుగు నూతన సంవత్సరంలో జరుగుతున్న ఎన్నికలలో ప్రజల మార్పుతో తిరు పతిలో జనసేన ఎగరడం ఖాయమని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఉగాది పురస్కరి ం చుకొని మంగళవారం తిరుపతి జనసేన పార్టీ కార్యాల యంలో నిర్వహించిన ఉగాది పంచాంగ శ్రవణంలో ఆరణి శ్రీని వాసు లు కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరణీ శ్రీనివాసులుకు తెలుగుదేశం.బిజేపీ జనసేన పార్టీల నేతలతో పాటు ఆయన స్నేహితులు, అభి మా నులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పంచాంగ శ్రవ ణం అనంతరం ఆరణి మీడియాతో మాట్లాడారు. తెలుగు కొత్త సంవత్సరాదిలో

మిగతా 2లో

# నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అత్యాచార మైనర్ బాలిక మృతి కారణమైన నిందితున్ని ఫోక్సో చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని పరివర్తన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, పల్లం అమరనాధ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు రోజులు క్రితం చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం భీమి గాని పల్లి పంచాయతీ పరిధిలోని కమతంపల్లికి చెందిన కే ఆనంద్ లక్ష్మీ దేవిల కుమార్తె కే హేమావతి .17 సంవత్సరాల వయసు పదవ తంగతి పూర్తి అయిన మైనర్ బాలిక కే హేమావతి. ఇటుక బట్టీల తయారీ ప్రదేశంలో బహిర్భూమికి వెళ్లిన సమయంలో అదే గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు అత్యాచారం చేసి బాలిక అవమానానికి గురై చనిపోవడానికి కారకులైన నిందితుడు గణేష్. గణేష్ ను బాలల లైంగిక వేధింపు నిరోధక చట్టం( పోక్స్ )2012 ప్రకారం కఠినంగా శిక్షించాలని పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కేంద్రం కన్వీనర్ పల్లం అమరనాధ్ ఖండించారు. చిత్తూరు తిరుపతి జిల్లాలో తరచుగా అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు ముఖ్యంగా బడి బయట పిల్లలను, బాల కార్మికులు ఉన్న వారిని, పని ప్రదేశాలలోనూ, హాస్టల్స్ లోను, ఒంటరి కుటుంబాల్లో ఉన్న బాలికలను, బలహీన వర్గాల్లో ఉన్న కుటుంబాల్లో ఉన్న బాలికల అయినా 18 సంవత్సరాలు బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే, లైంగిక దాడి జరిగితే నిందితులను కఠినంగా పదేళ్ల నుండి జీవిత ఖైదీ శిక్షలు అయినా సెక్షన్ 14( సబ్ సెక్షన్ 2,3,4,5) ప్రకారం ఫోక్సో చట్టం అనుసరించి ప్రభుత్వ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా బాలల సంక్షేమ కమిటీ, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ముందస్తు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించుకోవడం వలనే ఇలాంటి మైనర్ బాలికలు కామాంధుల యొక్క కబంధహస్తాల్లో చిక్కుకొని పసిప్రాయములోని తనువులు బాసి తమ బాల్యాన్ని అర్థాంతరంగానే ముగింపు చేస్తున్నారని బాధపడ్డారు. ఇ ఈ కార్యక్రమంలో జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కేంద్రం కోకన్వీనర్ ఎన్ దొరస్వామి,సభ్యులు కే రెడ్డప్ప, టి మహేష్ తదితరులు పాల్గొన్నార



# ప్రత్యేక హోదా వాగ్దానం ఏమైంది.?

నిలబెట్టుకోలేని బిజెపి ఒక్క రూపాయి కూడా ఓటు కోసం లంచం ఇవ్వకుండా ఓటు పొందగలరని సవాల్ విసిరారు. రేపు ఎన్నికల్లో మీరు డబ్బు ఇచ్చి ఓట్లు కొనుకుంటున్నారంటే పూర్తిగా విఫలమయ్యారని, ప్రజలకు సేవ చేస్తానని చేయలేదు కాబట్టే మీరు చేసిన ప్రజాసేవను చూపించి నైతిక హక్కు కోల్పోయారు కాబట్టి, డబ్బు, మద్యం ద్వారా ఓటును సాధించాలని చూస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు కుటుంబాలు నాలుగు పార్టీలుగా వ్యవహరిస్తూ సీఎం కుర్చీ కోసం పోటీ పడుతున్నాయన్నారు. ప్రత్యేక హోదా హామీ వాగ్దానానికి పదేళ్లు నిండిపోయాయి. పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నవారు, 25 ఎంపీలు ఇస్తే మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్న వారు అధికారాన్ని చేతబట్టి ఆ మాట మరిచిన పార్టీలు నేడు ప్రజల ముందుకు వచ్చి ఎలా ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపితో బహిరంగంగా ఒకరు, రహస్యంగా ఒకరు సంబంధాలను నడుపుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను పాలించడానికి టిడిపికి, వైసీపీకి అర్హత లేదని, కేసులో ఇరుక్కుని రాజధాని అమరావతిని పోగొట్టిన వారొకరయితే, అధికారాన్ని పొంది రాజధాని ఊసు లేకుండా కాలం గడిపిన వారు మరొకరన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం చూపడానికి రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలని ఈ ఏడాది ఫిబ్రవరి 14న లిబరేషన్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. యునైటెడ్ ఫ్రంట్ లో భాగంగా 9 రాజకీయ పార్టీలతో కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని పలు స్థానాల నుండి పోటీకి దిగుతున్నామన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల వర్గాలకు ఉద్యోగాలు రానివ్వకుండా పెత్తందారీ పోకడలను అవలంబించింది గత రాజకీయ పార్టీలు. టిడిపికి, వైసీపీకి ఓటు వేసిన అది బిజెపికి వేసినట్టేనన్నారు. పేదలకు ఉన్న అవకాశాలను హరిస్తున్న ఇటువంటి రాజకీయ పార్టీలను ప్రజలు నిశితంగా పరిశీలించి, బావి భారత పౌరుల ఎదుగుదలకు ఉపయోగపడే వారిని గుర్తించి ఎన్నికల్లో మద్దతుగా నిలబడాలన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వీసీకే పార్టీ, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీతో కలిసి రాష్ట్రంలోని ఆరు పార్లమెంటు నియోజకవర్గాలు, 12 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్నామన్నారు. పరిపాలన దక్షత లేని వారు, గంజాయి, మద్యాన్ని నియంత్రించలేని వారిని ప్రజలు గుర్తించి బహిష్కరించాలన్నారు. మద్యం అమ్మకాలపై డిజిటలైజేషన్ తీసుకురావాలని కేంద్ర ఎన్నికల సంఘానికి వినతి పంపమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, ఆ పార్టీల నాయకులకు పాల్గొన్నారు.

## అభ్యర్థి విజయశ్రీ గెలుపే లక్ష్యం..

### చంద్రబాబు సీఎం కావడం మా ఆశయం

**దొరవారిసత్రం మేజర్ న్యూస్**

సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇరు పార్టీలు ప్రచార ఆర్భాటాలు ప్రారంభించారు. గెలుపు నీదా.. నాద అనే ఎత్తుగడల్లో పావులు కదుపుతున్నారు. ఐదేళ్లపాటు మౌన పాత్ర వహించిన తెలుగుదేశం నాయకుల్లో నూతన ఉత్తేజం కనబడుతోంది. సూళ్లూరుపేట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ తె.దే.పా, బిజెపి, జనసేన అభ్యర్థిని నెలవల విజయశ్రీ విజయం వైపు పార్టీ నాయకులు కదం తొక్కుతున్నారు. మంగళవారం దొరవారిసత్రం మండల పరిధిలోని నెమలిమిట్ట అగ్రహారం, అక్కర పాక, కృష్ణాపురం, పోలిరెడ్డిపాలెం, గొల్లపాలెం, ముత్తరాశిపాలెం,కల్లూరు, కల్లూరు కండ్రిగ, గ్రామాల్లో అభ్యర్థి విజయశ్రీ ప్రచారం సాగించారు. ప్రచార రథం పై ఓటర్లకు అభివాదం చేస్తూ, ఓట్లు వేసి గెలిపించాలనిఅభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే, రాష్ట్ర రాజధాని నిర్మాణం సాగాలంటే మనందరం నారా చంద్రబాబునాయుడు నాయకత్వం బలపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకోవాలని, పోటీలో ఉన్న నా కుమార్తెను గెలిపించాలని ఓటర్లను కోరారు. అంతేకాకుండా వైయస్సార్ పార్టీ పాలనలో దళితులకు ఎంత అన్యాయం జరుగుతుందో అందరికీ తెలిసినదే. ఈ ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క దళిత కుటుంబానికైనా సబ్సిడీ లోన్ ఇవ్వడం జరిగిందా. ఎస్సీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లు తొలగించడం జరిగింది దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అంటూ నెలవల అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులతోపాటు, సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మండల అధ్యక్షులు చిరంజీవి ప్రచార లో పాల్గొన్నారు. మండల పరిధిలోని తెలుగుదేశం నాయకులు అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఏకతాటిపై నిలిచారు. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాస్ నాయుడు, మాజీ ఎంపీపీ ఇట్టికుంట రత్నయ్య, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గోను జకరయ్య, ఏకొల్లు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, నాయకులు వంకా సుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్యయాదవ్, బట్ట శ్రీనివాసులు యాదవ్ ప్రసాద్ నాయుడు యాగాని ఆదిముని,జనసేన నాయకులు తాతంశెట్టి పెద్ద బాలాజీ, పొన్నగంటి సుబ్రహ్మణ్యం, పసల మోహన్ కిషోర్, తో పాటు అనేక మంది కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో సంఘీభావం తెలుపుతూ, నీ విజయమే మా లక్ష్యం... పార్టీకి కట్టుబడి పని చేయడమే మాశయం అన్న రీతిలో దొరవారిసత్రం మండలంలో అభ్యర్థిని విజయశ్రీ ప్రచారం సాగించారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానములో ఘనంగా ఉగాది వేడుకలు.



**గూడూరు రూరల్.మేజర్** న్యూస్.,గూడూరు రెండో పట్టణ పరిధిలోని మాలవ్య నగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవా రి దేవస్థానంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి విశేషాలంకరణ అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్, బిజెపి తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు ఇరువురు అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి చిరు సన్మానం చేపట్టారు. నాలి మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో దేవస్థానం నందు ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని సునీల్ కుమార్,వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంబించారు. స్వయంగా వారిరువురూ భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తు ఈ తెలుగు సంవత్సరాదిలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రతి సంవత్సరం మహాలక్ష్మమ్మ దేవస్థానం వద్ద భారీ అన్నదాన. కార్యక్రమంనిర్వహించడం అభినందనీయమని అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది లో ప్రతి ఇంట సుఖసంతోషాలుతో ఉండాలని, బిడ్డలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, చాన్ బాషా, ఇసళ్ళ సురేష్ యాదవ్, వినిష్, అఖిల్, సురేష్, దిలీప్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

### పేదవారికి సహాయం చేసే వారిని ఓడించడమే

# ప్రతిపక్షాల అజెండా. కిలివేటి

నాయుడుపేట మేజర్ న్యూస్.వైయస్సార్సీపి మండల నాయకుల బూత్ కన్వీనర్ల ఆత్మీయ సమావేశం సూళ్లూరుపేట శాసనసభ్యులు నివేది సంజీవయ్య నిర్వహించారు. మంగళవారం నాయుడుపేటలోని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య నివాసంలో మండల నాయకులు బూత్ కన్వీనర్లతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో సులూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కెలివేటి సంజీవయ్యను లక్ష ఓట్లు మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ప్రజల వద్దకు పాలన తీసుకు వెళుతున్న జగనన్నకు తోడుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సేవలు అందిస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక వాలంటరీ వ్యవస్థను అడ్డుకునే ప్రయత్నం చేయటం దుర్మార్గమన్నారు. ప్రతి బూతు కన్వీనర్ శ్రద్ధగా ఎన్నికలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షం లో ఉన్న వ్యక్తి బలవంతుడైన బలహీనుడైన కచ్చితంగా మన ప్రయత్నం మనం చేయక తప్పదని ఆయన పిలుపునిచ్చారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలు పేద ప్రజల తల రాతలు మార్చే ఎన్నికలని ప్రతి నాయకుడు కార్యకర్త ఆలోచించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ప్రతి నాయకుడు శ్రద్ధగా ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలని ఆయన ప్రతి ఒక్కరు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టకం దీపిక. వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా .సుధాకర్ రెడ్డి. వైసిపి మండల కన్వీనర్ తంబి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి. ఎన్ డి సి సి పి మాజీ డైరెక్టర్ కల్కి మాధవరెడ్డి. వైసిపి నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. విన్నమాల లక్ష్మీనారాయణ రెడ్డి. సచివాలయ అర్బన్ కన్వీనర్ చదలవాడ కుమార్. సంజీవన్న యువసేన అధ్యక్షుడు . వైసిపి ట్రేడ్ యూనియన్ కార్యదర్శి పొట్లపూడి రాజేష్. కౌన్సిలర్ షబ్బీర్. కౌన్సిలర్ పాలేటి నాగార్జున. కౌన్సిలర్ ధారా రవి. కౌన్సిలర్ సరిత. కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి. కౌన్సిలర్ అశోక్. మహిళ పట్టణ అధ్యక్షురాలు శ్రీనివాస కల్మణి. ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు షేక్ రహంతుల్లా. వైసిపి కార్యకర్త స్టాలిన్. తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు భారీగా పాల్గొన్నారు.




**మొదటిపేజీతరువాయి....**

## తిరుచి వాహనంపై ఊరేగిన వేణుగోపాలుడు

సుందరంగా అలంకరించుకొని పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకన్నారు. ఊరేగింపు అనంతరం ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండలంలో ఉన్న అన్ని ఆలయాల్లో తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా భక్తులు ఆలయాల కిటికీటిలాడాయి, గ్రామ దేవత బంగారం ఆలయం, ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయం, సాయిబాబా ఆలయం, శివాలయాలు, ఆలయాల్లో భక్తులు స్వామి అమ్మవారు దర్శిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీఏఈఓ పార్థసారథి, ఆలయ అధికారి కుమార్, అన్నదాత దాత చక్రవర్తి భక్తులు పాల్గొన్నారు.

## మార్పుతో జనసెన జెండా ఎగరడం ఖాయం

తిరుపతి నియో జకవర్గ ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రారంభంలో జరగనున్న ఎన్నికల్లో తెలుగు దేశం... బిజేపీ బలపరుస్తున్న జనసేన గెలవడం ఖాయమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో తిరుపతి అభివృద్ధిలో వెనుకబడి పోయిందని, తిరుపతిలో చేసిన అభివృద్ధి ఏమి లేదని వారి స్వలాభం కోసం దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో ఆధ్యాత్మిక నగరం కాస్త అసాంఘిక కార్యకలాపాలకి అడ్డాగా మారిందని ఆరోపించారు. వచ్చే తెలుగు నూతన సంవత్సరంనాటికి తిరుపతిని ప్రశాంత నగరంగా మారుస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యే గా జనసేన ను ఎంపిగా బిజెపిని గెలిపించాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కోడూరు బాలసుబ్రమణ్యం, ఆర్సీ మునికృష్ణ, వట్టికుంట శంకర్ నారాయణ, కూరపాటి సురేష్ కుమార్, బిజెపి సామంచి శ్రీనివాస్, అజయ్ కుమార్, జనసేన ఆకేపాటి సుభాసిని, కీర్తన, నగర అధ్యక్షులు రాజారెడ్డి, బండ్ల లక్ష్మీపతి రాయల్, వారి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం జనసేనా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏమి చేసుకుంటారో చేసుకోండి

సోమవారం రెవెన్యూ అధికారులు రెండోసారి సంబంధిత భూముల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. బోర్డు ఏర్పాటుచేసిన గంటల వ్యవధిలోనే మరోసారి తొలగించడం విశేషం. అటు రెవెన్యూ అధికారులకు ఇటు తెలుగుదేశం పార్టీకి చెందిన రియాల్టర్ కు మధ్య బలమైన సఖ్యత కుదరడం వల్లే హెచ్చరిక బోర్డులను పలుమార్లు తొలగిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ సీలింగ్ భూములను స్వాధీనం చేసుకునేలా ట్రంచ్ కొట్టిస్తారా? లేదా గతంలో అందుకున్న ముడుపులతో రాజీ పడతారా అంటూ గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. 1.5 కోట్లు విలువ చేసే భూములకు ఎవరెవరికి ఎంత ముడుపులు అందాయని గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుంది. 1.5 కోట్ల విలువ చేసే సీలింగ్ భూమిని కాపాడే దిక్కెవరు అంటూ గ్రామస్తులు బోరున విలపిస్తున్నారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ప్రసాద్ రావు హెచ్చరిక బోర్డులు తొలగించిన వారిపై కేసులు నమోదు చేయించడం, సీలింగ్ భూములను ఆక్రమించి ట్రంచ్ కొట్టించేలా చర్యలు తీసుకోకపోతే గ్రామస్తులంతా కలిసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## భక్తకన్నప్పకు పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల శ్రీ కోధ్రి నామ సంవత్సర ఉగాదినీ పురస్కరించుకొని తేరువీధిలో వెలిసి ఉన్న శ్రీ భక్త కన్నప్ప స్వామికి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు దేవస్థానం ఈవో పట్టు వస్త్రాలు సమర్పించారు. తెలుగు సంవత్సరాది శ్రీ కోధ్రి నామ సంవత్సర ఉగాది ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకుని తేరు వీధిలో వెలిసి ఉన్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి ప్రధమ భక్తుడైన శ్రీ భక్త కన్నప్ప స్వామికి శ్రీకాళహస్తి దేవస్థా నం తరపు పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమాన్ని దేవస్థానం తరపున చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అధికారులు ఆలయం నుంచి పట్టు వస్త్రాలు తీసుకొని ఊరేగింపుగా తీసుకొని వెళ్లి శ్రీ భక్త కన్నప్ప స్వామికి సమర్పించారు. భక్తకన్నప్ప ఆలయంలో స్వామి వారికి విశేష అభిషేకాలు జరిపి విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినాన శ్రీ భక్త కన్నప్ప స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం లభించడం పూర్వజన్మ సుకృతం అని భక్త వల్లభుడైన పరమేశ్వరుని అనుగ్రహంతో ముక్తి పొందిన భక్తుడు కన్నప్ప భక్తులకు ఆదర్శప్రాయం అని దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, శ్రీనివాసులు, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతా మణి పాండు కంట ఉదయ్ కుమార్, సూరా సురేష్, దేవస్థాన ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ దేవస్థాన అధికారులు, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, శ్రీహరి టెంపుల్ ఇన్స్పెక్టర్, పాల్గొన్నారు.

# మద్యపానం నిషేధం ఏమైంది

**రాష్ట్రాన్ని మద్యం ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనుడు జగన్**
**- ఇచ్చిన హామీ ఏమైంది అంటున్న ప్రజలు**
**- మద్యం షాపులపై ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టాలి : రవి నాయుడు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ప్రతిపక్షనేతగా జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తానని మహిళకి ఇచ్చిన మాట ఏమైందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు సూటిగా ప్రశ్నించారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మద్యాన్ని పూర్తిగా నియంత్రించిన తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగు తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మద్యంతో ఓటర్లను ప్రభావితం చేస్తుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చక ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగు తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని మద్యంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనుడు జగనేనన్నారు. రాష్ట్రంలోని యువతకి పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఊదర గొట్టి అధికారంలోకొచ్చి పరిశ్రమ తీసుకు రమ్మంటే లిక్కర్ బ్రాండ్ తీసుకువచ్చి ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. యువతను మద్యానికి బానిసలు చేసి వారి జీవితాలను నాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిఅని తెలిపారు. జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రచారానికి వచ్చే వైసీపీ నేతలను మహిళలు నిలదీయాలన్నారు. జగనన్న బ్రాండ్లు తాగి రాష్ట్రంలో అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వార్ధ రాజకీయం కోసం ప్రభుత్వ మద్యం షాపుల్లో వైసిపి సానుభూతిపరులనే కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించుకున్నారు. వైసిపి నేతలు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కొత్తదారి ఎంచుకున్నారు. టోకెన్లు ఇచ్చి మద్యం షాపులకు ఓటర్లను పంపుతున్నారు. ఎన్నికల కమిషన్ మద్యం దుకాణాలను ప్రభుత్వ ఆధీనం నుంచి తప్పించి, మద్యం దుకాణాలును పూర్తిగా ఎన్నికల అధికారులు ఆధీనంలో తీసుకొని లావా దేవీలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. మద్యం దుకాణాలు వైసిపి కార్యకర్తలు కనుసన్నల్లోనే నడుస్తున్నాయిన్నారు. ఏపిలో మద్యం దుకాణాలపై ఆడిటింగ్ జరపాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించిన మద్యంపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన ఇప్పటికీ ప్రభుత్వ మద్యం షాపులు ఎన్నికల కమిషన్ పరిధిలో లేవని, దీంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉందన్నారు. దీంతో వైసిపి నాయకులు ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, కాబట్టి డిస్టలరీస్ పైన ఎన్నికల కమిషన్ నిఘా పెట్టాలన్నారు. ఇప్పటికీ డిస్టలరీలు వైసీపీ నేతల చేతుల్లో ఉన్నాయని ఆరోపించారు. ప్రతిరోజు మద్యం ఎన్ని లీటర్లు తయారు చేస్తున్నారు. ఎక్కడకు ఎంత సరఫరా చేస్తున్నారు.? చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి వైన్ షాపులో ఎంత మద్యం వస్తోంది.? ఎంత పోతోందో ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని ఎలక్షన్ కమిషన్ను కోరారు. అలాగేఎంత నగదు వస్తోంది.? ఎంత జమ అవుతోంది.? మిగిలిన నగదు ఎక్కడకు పోతోంది.? తదితర అంశాలపై ఎన్నికల కమిషన్ నిఘా పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని దుకాణాలు వద్ద డిజిటలైజేషన్ అయినప్పటికీ ఇంకా మద్యం దుకాణాల్లో క్యాష్ తీసుకొని మద్యం విక్రయిస్తున్నారన్నారు. మరి ఎందుకు డబ్బుకు మాత్రం మద్యం విక్రయిస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 3500 మద్యం దుకాణాలలో ఇప్పటికీ డబ్బుతోనే మద్యం విక్రయిస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎం.ఎల్.ఏలు రెకమండ్ చేసిన వారే మద్యం షాపుల్లో పని చేసే వైసీపీ కార్యకర్తల్లా పని చేస్తున్నారు. వైసీపీ ఇన్ చార్జీలు టోకెన్లు చూపిస్తే బ్రాందీ షాపుల్లో బాక్సులు బాక్సులు ఇస్తున్నారు. సామాన్యులకు ఒక్కో బాటిల్ మాత్రమే విక్రయిస్తున్నారు. రాష్ట్రంలోని బార్లు మద్యం షాపులను ఎన్నికల కమిషన్ తన పరిధిలోకి తీసుకొచ్చి వెంటనే ఆన్లైన్ పేమెంట్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. మొత్తం మద్యం షాపుల్లో వచ్చే అక్రమ సంపాదన లక్ష కోట్లు జగన్ దోచుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారాలకు బార్లను సైతం వైసీపీ నేతలు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఓటర్లను మద్యంతో కొనాలని చూస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం లావాదేవీలపై తక్షణమే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పందించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు కృష్ణ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు కర్ణం సందీప్ ,రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, అధికార ప్రతినిధి తోట వాసు, శ్రీనివాస్ యాదవ్,రఫీ, రంజిత్ నాయుడు శ్రీరాం బాబి, గోపి, గణేష్, లోకేష్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ఉగాది మహోత్సవ వేడుకలు

**భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ,వేద విజ్ఞానం చాలా గొప్పది**
**మనం వాటిని వారసత్వంగా కాపాడుకోవాలి... ఎస్వీ వేదిక్ విశ్వ విద్యాలయం ఉపకులపతి**
**మన సనాతన సాంప్రదాయం వారసత్వంగా మనం కొనసాగించాలిఓ... జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి మరియు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ సంయుక్తంగా మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పోటీపడి ముందుకు సాగాలని, మన సనాతన సాంప్రదాయం, విజ్ఞానం గొప్పదని దానిని వారసత్వంగా మనం కొనసాగి ంచాలని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది మహోత్సవం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించగా శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కొన్ని వేల, లక్షల సంవ త్స రాల కిందట పూర్వీకులు రాసిన వేద గ్రంధాలు, నక్షత్ర, గ్రహ సంచారాన్ని అనుసరించి సూర్యోదయ, సూర్యాస్తమం, గ్రహణాలు, మాసాలు వంటివి ఎంతో ఖచ్చితత్వంతో చెప్ప గలిగే వారు అని, అది మన వేద విజ్ఞాన శాస్త్ర గొప్పదనం అని తెలిపారు. ఈ సంవత్సరం తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సరం అని తెలుపుతూ క్రోధి వ్యవహార నామం అనగానే మనకు గుర్తు వచ్చేది కోపం అని, కానీ దానికి ఒక రహస్య అర్థం ఉందని అది ఏమంటే విష్ణువు అని అర్థం అని తెలుపుతూ విష్ణువుకు కోపం అసురులపై ఉంటుందని, అలాగ మనం మన మనసులోని చెడు ఆలోచనలు, భావనలను దహనం చేయడం ద్వారా ప్రశాంతత, పురోగతి విలసిల్లుతుంది అని, మనం సాక్షాత్తు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత వెలసిన తిరుపతి జిల్లా నందు ఉన్నాం కనుక ఆ దేవదేవుడు తిరుమల శ్రీ వెంకటేశ్వరుని ఎళ్లవేళల గోవిందా... గోవిందా అంటూ నామ స్మరణ చేయ డం ద్వారా మనలోని అసుర భావాలు దహించి వేయబడతాయని తెలిపారు. ఈ సంవ త్సరం విష్ణువుకు సంబంధించిన సంవత్సరం అని విష్ణు నామ స్మరణతో సర్వం శుభాలు చేకూరుతాయని తెలిపారు. సరిగమ లలో క్రోది అనేది 'గ' పదానికి చెందినది అని మన షట్చక్రాల పై దాని ప్రభావం ఉంటుందని తెలిపారు. ఎవరైతే పంచాంగ శ్రవణం చేసి మ నకు వినిపిస్తారో వారు మనకు సాక్షాత్తు వ్యాస భగవానునితో సమానం అని శాస్త్రం తెలు పుతోందని తెలిపారు. ఏ సంవత్సరం ఏ రోజున ప్రారంభం ఐతుందో ఆ రోజు ఎవరు అధిపతి అనే దాన్ని బట్టి ఆ సంవత్సరం అంతా ఆయనే అధిపతిగా ఉంటారని, మనకు మంగళవారం రోజున తెలుగు సంవత్సరం ప్రారంభం అయిందని, దీనికి అధిపతి కు జుడు మంగళకారుడు అని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ మాట్లాడుతూ ఎంతో చక్కగా పంచాంగ శ్రవణం కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యా లయం ఉపకులపతి వారు వచ్చి ముఖ్య అతిథిగా పాల్గొని తమ అమూల్య సందేశం, పం చాంగ శ్రవణం అందించడం సంతోషం అని తెలిపి మాట్లాడుతూ మనం మన మూలాలను ఎప్పటికీ మరచిపోరాదని మన తెలుగు సంవత్సర ఉగాదిని తప్పకుండా ప్రతి సంవత్సరం జరుపుకోవడం జరగుతోందని అన్నారు. చాలా కాలం కిందట టెక్నాలజీ అందుబాటులో లేని సమయంలోనే మన పూర్వీకులు సనాతన ధర్మం వేదానుసారం కాలగమనాన్ని సూర్యోదయం, సూర్యాస్తమయాలను ఎంతో ఖచ్చితంగా తెలుసుకోగలిగే గొప్ప జ్ఞానం గలవారని, అందుకే మన సాంప్రదాయాలను వారసత్వాన్ని మనం కొనసా గించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ప్రసంగాలకు ముందు పూజా కార్యక్రమం నిర్వ హించి, శ్రీ వెంకటేశ్వర వేదిక్ విశ్వ విద్యాలయం డీన్ వెంకట సుబ్రమణ్యం శర్మ పండి తులు పంచాంగ శ్రవణం చేశారు. తెలుగు వారి కొత్త సంవత్సరాది ఉగాది పండుగకు ఎంతో విశిష్టత ఉందని తెలుగు సంవత్సరాలు మొత్తం 60 ఉంటే అందులో 38 వ సంవత్సరం, కలియుగంలో 5,125వ సంవత్సరమే శ్రీ క్రోధి నామ సంవత్సరమని తెలిపారు. పంచాంగం ఉగాది రోజున విన్నా, చదివినా మంచి జరుగుతుందని, జిల్లా ప్రజలందరికీ ఈ సంవత్సరం మంచి జరగాలని వేంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిని, డీన్, పూజారులను అధికారులు గౌరవ ప్రదంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అందరూ షడ్ రుచుల ఉగాది పచ్చడి, ఫలహారం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ పర్యాటక శాఖ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర నాయుడు, జిల్లా దేవాదాయ అధికారి రామకృష్ణా రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఉగాది ఆస్థానం

**తిరుమల, మేజర్‌న్యూస్:**శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది ఆస్థాన వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు ఆలయ అర్చకులు ఉగాదిని పురస్కరించుకుని ముందుగా ఉదయం 3 గంటలకు సుప్రభాతం నిర్వహించారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని ఆగమోక్తంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేశారు. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చు ట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేసారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహించారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశేషంగా శ్రీవారికి రూపాయి హారతి సమర్పణ చేశారు. గత శుక్రవారం అభిషేక సేవ అనంతరం శ్రీవారికి విశేష అలంకరణ అయిన వజ్ర కవచ అలంకరణ నిర్వహించారు. ఆలయం వెలుపల టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం వేడుకలు నిర్వహించారు.

**భక్తులను విశేషంగా ఆకట్టుకున్న ఫలపుష్ప అలంకరణలు** :తిరుమల శ్రీవారి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫల పుష్ప అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందుకోసం 10 టన్నుల సాంప్రదాయ పు ష్పాలు, 60 వేల కట్ ఫ్లవర్స్ ఉపయోగించారు.శ్రీవారి ఆల యం లోపల ఆపిల్, ద్రాక్ష, బత్తాయి, నారింజ, కర్బూజ, మా మిడి, చెరకు వంటి విభిన్న రకాల పండ్ల గుత్తులు, అపు రూ పమైన ఉత్తమజాతి పుష్పాలతో భూలోక వైకుంఠంగా శ్రీవారి ఆలయాన్ని ఆకర్షణీయంగా రూపొందించారు. శ్రీవారి ఆ లయంలో ధ్వజస్థంభం చెంత పుచ్చకాయలతో చెక్కిన దశా వతారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా అ యో ధ్య రామాలయం, బాల రాముడి సెట్టింగ్, నవధాన్యాలతో రూ పొదిచిన మత్స్య అవతారము భక్తులను మైమరిపి ం చింది. ఆలయం వెలుపల గొల్ల మండపం పక్కన త్రేతా, ద్వా పర, కలి యుగాలకు సంబంధించిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేదనారాయణ స్వామి, శ్రీమహా వి ష్ణువు దశా వతారాలు, ఉద్యానవనంలో ఆడుకుంటున్న రామ లక్ష్మణుల సమేత హనుమంతుల వారు, బాల కృష్ణుడు వంటి పౌరాణిక ఘట్టాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆల య ం బయట భక్తులు తమ చరవాణుల్లో ఫలపుష్ప ఆకృ తులతో ఫొటోలు దిగుతూ ఉల్లాసంగా గడిపారు.టీటీడీ గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 150 మంది పుష్పాలంకరణ కళాకా రులు, టీటీడీ గార్డెన్ సిబ్బంది 100 మంది రెండు రోజుల పాటు శ్రమించి ఆకర్షణీయమైన ఫల - పుష్ప ఆకృతులను రూపొందించారు.

## గ్రామ దేవత శ్రీ బంగారుమ్మ ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉద య ం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకు మార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మేజర్ పంచా యతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆల య ంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూ జలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహు ం కాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్య క్ర ఓమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# ఘనంగా కలెక్టరేట్‌లో ఉగాది మహోత్సవ వేడుకలు



**భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ,వేద విజ్ఞానం చాలా గొప్పది**
**మనం వాటిని వారసత్వంగా కాపాడుకోవాలి,,,- ఎస్వీ వేదిక్ విశ్వ విద్యాలయం ఉపకులపతి**
**మన సనాతన సాంప్రదాయం వారసత్వంగా మనం కొనసాగించాలి...జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి మరియు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ సంయుక్తంగా మాటాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పోటీపడి ముందుకు సాగాలని, మన సనాతన సాంప్రదాయం, విజ్ఞానం గొప్పదని దానిని వారసత్వంగా మనం కొనసాగించాలని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది మహోత్సవం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించగా శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కొన్ని వేల, లక్షల సంవత్సరాల కిందట పూర్వీకులు రాసిన వేద గ్రంధాలు, నక్షత్ర, గ్రహ సంచారాన్ని అనుసరించి సూర్యోదయ, సూర్యాస్తమం, గ్రహణాలు, మాసాలు వంటివి ఎంతో ఖచ్చితత్వంతో చెప్పగలిగే వారు అని, అది మన వేద విజ్ఞాన శాస్త్ర గొప్పదనం అని తెలిపారు. ఈ సంవత్సరం తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సరం అని తెలుపుతూ క్రోధి వ్యవహార నామం అనగానే మనకు గుర్తు వచ్చేది కోపం అని, కానీ దానికి ఒక రహస్య అర్థం ఉందని అది ఏమంటే విష్ణువు అని అర్థం అని తెలుపుతూ విష్ణువుకు కోపం అసురులపై ఉంటుందని, అలాగ మనం మన మనసులోని చెడు ఆలోచనలు, భావనలను దహనం చేయడం ద్వారా ప్రశాంతత, పురోగతి విలసిల్లుతుంది అని, మనం సాక్షాత్తు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత వెలసిన తిరుపతి జిల్లా నందు ఉన్నాం కనుక ఆ దేవదేవుడు తిరుమల శ్రీ వెంకటేశ్వరుని ఎళ్లవేళల గోవిందా... గోవిందా అంటూ నామ స్మరణ చేయడం ద్వారా మనలోని అసుర భావాలు దహించి వేయబడతాయని తెలిపారు. ఈ సంవత్సరం విష్ణువుకు సంబంధించిన సంవత్సరం అని విష్ణు నామ స్మరణతో సర్వం శుభాలు చేకూరుతాయని తెలిపారు. సరిగమ లలో క్రోది అనేది 'గ' పదానికి చెందినది అని మన షట్చక్రాల పై దాని ప్రభావం ఉంటుందని తెలిపారు. ఎవరైతే పంచాంగ శ్రవణం చేసి మనకు వినిపిస్తారో వారు మనకు సాక్షాత్తు వ్యాస భగవానునితో సమానం అని శాస్త్రం తెలుపుతోందని తెలిపారు. ఏ సంవత్సరం ఏ రోజున ప్రారంభం ఐతుందో ఆ రోజు ఎవరు అధిపతి అనే దాన్ని బట్టి ఆ సంవత్సరం అంతా ఆయనే అధిపతిగా ఉంటారని, మనకు మంగళవారం రోజున తెలుగు సంవత్సరం ప్రారంభం అయిందని, దీనికి అధిపతి కుజుడు మంగళకారుడు అని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ మాట్లాడుతూ ఎంతో చక్కగా పంచాంగ శ్రవణం కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఉపకులపతి వారు వచ్చి ముఖ్య అతిథిగా పాల్గొని తమ అమూల్య సందేశం, పంచాంగ శ్రవణం అందించడం సంతోషం అని తెలిపి మాట్లాడుతూ మనం మన మూలాలను ఎప్పటికీ మరచిపోరాదని మన తెలుగు సంవత్సర ఉగాదిని తప్పకుండా ప్రతి సంవత్సరం జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. చాలా కాలం కిందట టెక్నాలజీ అందుబాటులో లేని సమయంలోనే మన పూర్వీకులు సనాతన ధర్మం వేదానుసారం కాలగమనాన్ని సూర్యోదయం, సూర్యాస్తమ యాలను ఎంతో ఖచ్చితంగా తెలుసుకోగలిగే గొప్ప జ్ఞానం గలవారని, అందుకే మన సాంప్రదాయాలను వారసత్వాన్ని మనం కొనసాగించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రసంగాలకు ముందు పూజా కార్యక్రమం నిర్వహించి, శ్రీ వెంకటేశ్వర వేదిక్ విశ్వ విద్యాలయం డీన్ వెంకట సుబ్రమణ్యం శర్మ పండితులు పంచాంగ శ్రవణం చేశారు. తెలుగు వారి కొత్త సంవత్సరాది ఉగాది పండుగకు ఎంతో విశిష్టత ఉందని తెలుగు సంవత్సరాలు మొత్తం 60 ఉంటే అందులో 38 వ సంవత్సరం, కలియుగంలో 5,125వ సంవత్సరమే శ్రీ క్రోధి నామ సంవత్సరమని తెలిపారు. పంచాంగం ఉగాది రోజున విన్నా, చదివినా మంచి జరుగుతుందని, జిల్లా ప్రజలందరికీ ఈ సంవత్సరం మంచి జరగాలని వేంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిని, డీన్, పూజారులను అధికారులు గౌరవ ప్రదంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అందరూ షడ్ రుచుల ఉగాది పచ్చడి, ఫలహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ పర్యాటక శాఖ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర నాయుడు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి రామకృష్ణా రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నిందితున్ని కఠినంగా శిక్షరించాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అత్యాచార మైనర్ బాలిక మృతి కారణమైన నిందితున్ని ఫోక్సో చట్టం ప్రకారం కఠినంగా శిక్షిం చాలని పరివర్తన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, పల్లం అమరనాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు రోజులు క్రితం చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం భీమి గాని పల్లి పంచాయతీ పరిధిలోని కమతంపల్లికి చెందిన కే ఆనంద్ లక్ష్మీ దేవిల కుమార్తె కే హేమావతి .17 సంవత్సరాల వయసు పదవ తరగతి పూర్తి అయిన మైనర్ బాలిక కే హేమావతి. ఇటుక బట్టీల తయారీ ప్రదేశంలో బహిర్భూమికి వెళ్లి న సమయంలో అదే గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు అత్యాచారం చేసి బాలిక అవమానానికి గురై చనిపోవడానికి కారకులైన నిందితుడు గణేష్. గణేష్ ను బాలల లైంగిక వేధింపు నిరోధక చట్టం( పోక్స్ )2012 ప్రకారం కఠినంగా శిక్షించాలని పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జిల్లా బాలల హక్కుల పరి రక్షణ కేంద్రం కన్వీనర్ పల్లం అమరనాథ్ ఖండించారు. చిత్తూరు తిరుపతి జిల్లాలో తరచుగా అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు ము ఖ్యంగా బడి బయట పిల్లలను, బాల కార్మికులు ఉన్న వారిని, పని ప్రదేశాలలోనూ, హాస్టల్స్ లోను, ఒంటరి కుటుంబాల్లో ఉన్న బాలికలను, బలహీన వర్గాల్లో ఉన్న కుటుంబాల్లో ఉన్న బాలికల అయినా 18 సంవత్సరాలు బాలికలపై లైంగిక వేధింపులు జరి గితే, లైంగిక దాడి జరిగితే నిందితులను కఠినంగా పదేళ్ల నుండి జీవిత ఖైదీ శిక్షలు అయినా సెక్షన్ 14( సబ్ సెక్షన్ 2,3,4,5) ప్ర కారం ఫోక్సో చట్టం అనుసరించి ప్రభుత్వ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా బాలల సంక్షేమ కమిటీ, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ముందస్తు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించుకోవడం వలనే ఇలాంటి మైనర్ బాలికలు కామాంధుల యొక్క కబంధహస్తాల్లో చిక్కుకొని పసిప్రా యము లోని తనువులు బాసి తమ బాల్యాన్ని అర్థాంతరంగానే ముగింపు చేస్తున్నారని బాధపడ్డారు. ఇలాంటి రూపుమాపాలంటే ప్రభుత్వ అ ధికారులు పోలీసు యంత్రాంగం బాల బాలికల హక్కుల పరిరక్షణ కోసం పటిష్టమైన కఠినమైన చర్యలు చేపట్టి నిందితుడు గణేషన్ కఠినంగా శిక్షించాలన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా బాలల హ క్కుల పరిరక్షణ కేంద్రం కోకన్వీనర్ ఎన్ దొరస్వామి,సభ్యులు కే రె డ్డప్ప, టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి వాయు లింగేశ్వరుని దర్శనం సర్వపాపహరణం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శుక బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి వాయు లింగేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. శుఖ బ్రహ్మసమ పీఠాధిపతి శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేయగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతి శ్రీ విద్య స్వరూపానందగిరి స్వామి అమ్మ వార్లును దర్శించుకొని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. దర్శనానంతరం భక్తులకు స్వామి ఆశీర్వచనాలు ఇచ్చారు. వాయు లింగేశ్వరుడిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలుగుతాయి అని, శ్రీ కోధ్రి నామ సంవత్సర శివుడి తత్వంలో ఉన్న క్రోదంను హరించి లోకానికి మేలు చేయడమేనని, భగవంతుని ఆశీస్సులతో సకల లోకాలకు శుభాలు కలుగుతాయని స్వామీజీ అన్నారు.

### శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం, మేజర్‌న్యూస్:కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల ప్రత్యేక అభిషేకాలు

**- దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**
**- కార్య నిర్వహణ అధికారి కేవీ నాగేశ్వరరావు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ కోధ్రి నామ సంవత్సర ఉగాది నీ పురస్కరించుకొని స్వామి అమ్మ వాళ్ళ ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీకా ళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం ఈవో నాగేశ్వరావు మరియు పాలకమండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వాన సభ్యులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించారు అనంతరం. స్వామివారికి పాలు పెరుగు పంచామృతం, తేనె, నెయ్యి,సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అభిషేకము నిర్మించారు అనంతరం స్వామి అమ్మవార్ల వారికి ధూప దీప నైవేద్యం సమర్పించి స్వామివారికి విశిష్ట అలంకారంనీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, శ్రీనివాసులు, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు కంట ఉదయ్ కుమార్, సూరా సురేష్, దేవస్థాన ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, అభిషేక్ గురుకుల్ స్థానం రాజేష్ గురుకుల్, దేవస్థాన అధికారులు, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, శ్రీహరి టెంపుల్ ఇన్స్పెక్టర్, సుదర్శన్ నాయుడు, సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు వేద పండితులు శ్రీవాత్సవ్, త్రినాథ్ కళ్యాణ్ చందు శర్మ, భాస్కర్ జ్యోతి శర్మ, పరిచారకులు గోవింద్ శర్మ పట్టణ ప్రముఖులు, కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, గోపి గౌడ్, అంజూరు లక్ష్మణ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## పలు ఆలయాల్లో ఉగాది శ్రవణాలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**నూతన సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని పలు ఆలయాల్లో ఉగా ది పంచాంగం శ్రవణాలను చదివారు. భక్తులు ఆలయాలకు చేరు కుని ఉగాది పంచాంగంశ్రవణాలను విని భక్తిశ్రద్ధలతో పూజలు చే శారు. మండలంలోని సి ఆర్ కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. చవట గుంట మహాభా రతాలయంలో అర్చకులు పంచాంగం శ్రవణాన్ని వినిపించారు. కొండ మల్లే శ్వర స్వామి ఆలయంలో ఉగాది సంబ రాలను వైభవంగా జరుపుకున్నారు. భక్తులు వేకువజామనే స్నానా లు ఆచరించి కొండ మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కార్యని ర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పోలీస్ కవాతు నిర్వహించిన ఎస్సై

**పెళ్లకూరు మేజర్ న్యూస్** :రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలలోని పలు గ్రామాల్లో పోలీస్ కవాతును నాయుడుపేట రూరల్ సీఐ జగన్ మోహన్ రావు, స్థానిక ఎస్సై కుర్రా శ్రీకాంత్ నిర్వహించారు. ఈ మేరకు కేంద్ర సాయుధ బలగాలలో మండలంలోని నెలబల్లి పుల్లూరు చెంబేడు గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్ని కల కోడ్ అమలలో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ లోని నియమనిబంధనలు పాటించాలని వారు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో సంతోషంగా ఉండాలి

**– టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**


స్వగృహంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిత్తూరు ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలలో, సంతోషాలతో జీవించాలని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం క్రోధి నామ నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా గురజాల జగన్మోహన్ స్వగృహములో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితులతో క్రోధి నామ పంచాంగ శ్రవణం చేయించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులకు వార్డు మెంబెర్స్‌కు ఉగాది పచ్చడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవ వసంతం అందరికీ సకల శుభాలు చేకూర్చాలని, ఆ భావంతుని వేడుకుంటు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి, జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌ను సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## తుమ్మలగుంటలో వైభవంగా ఉగాది ఆస్థాన వేడుకలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట గ్రామంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది ఆస్థానాన్ని మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తెల్లవారు జామున నాలుగు గంటలకు సుప్రభాతం నిర్వహించాక శుద్ధి నిర్వహించారు. ఆ తర్వాత ఉదయం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి, విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేశారు. ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు తీసుకుని ఆలయం ధ్వజస్తంభం చుట్టూ తిరిగి ఊరేగింపుగా ఆలయంలోకి ప్రవేశించారు. ఆ తర్వాత శ్రీవారి మూలవిరాట్టు, ఉత్సవ మూర్తులకు నూతన వస్త్రాలు ధరింపజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి పంచాగ శ్రవణం చేశారు. ఉగాది ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉగాది రోజు నిర్వహించే పంచాంగ శ్రవణం.. సర్వకార్య శుభఫల ప్రధదాయకమని.. శ్రీక్రోధి నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని కార్యాల్లో శుభాలు, ఆయురారోగ్యాలు పుష్కలంగా అందాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు ఆకాంక్షించారు. స్వామి, అమ్మవార్లకు జరిగిన ఉగాది ఆస్థానం, ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పెళ్లకూరులో పోలీస్ కవాతు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలలోని పలు గ్రామాల్లో పోలీస్ కవాతును స్థానిక ఎస్సై కుర్రా శ్రీకాంత్ నిర్వహించారు. ఈ మేరకు కేంద్ర సాయుధ బలగాలలో మండలంలోని చెంబేడు నందిమాల బంగారమ్మ పేట గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ లోని నియమనిబంధనలు పాటించాలని వారు తెలిపారు.

## వైష్ణవీమాతకు ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పుదిపట్ల లోని వైష్ణవీమాత ఆలయాన్ని ఉగాది పర్వదిన సందర్భంగా ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మంగళవారం ఉగాది పండుగకు అమ్మవారి దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ నిర్మాణకర్త వినోద్ కుమార్ రెడ్డి ప్రధాన అర్చకురాలు శ్రావణిలు సాదరంగా ఆహ్వానించి వైష్ణవీమాత దర్శన భాగ్యం కల్పించారు. మహాశక్తి స్వరూపిణి అయిన వైష్ణవీ మాత స్వయంభుగా వెలసిన కారణంగా దేవత ఆలయంలో మహిమలు ఉంటాయని విశేష పూజలు నిర్వహించారు.

## ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



## శ్రీ జన్మస్థల శివాలయం వద్ద ఘనంగా ఉగాది వేడుకలు



**రామచంద్రాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లి పంచాయతీ రేకలు చేను గ్రామం సమీపంలో గల శ్రీ జన్మస్థల శివాలయంలో గ్రామస్తులు,ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఉదయం 6 గంటలకు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, హర హర మహాదేవ శంభో శంకరా అంటూ శివ నామ స్మరణల నడుమ స్వామివారికి షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడి, పండ్లు ప్రసాదాలతో ధూప దీప నైవేద్యాలు సమర్పించారు అనంతరం శ్రీ సప్త మాతృకల దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. తదుపరి దేవాలయ పూజారి రమేష్‌స్వామి పంచాంగ శ్రవణం చేసారు. ఉదయం 8 గంటల నుండి పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఉన్న దేవాలయాలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజా సామాగ్రి, ఉగాది పచ్చడి, ప్రసాదాలను అందజేశారు. పంచాయతీ ప్రజలందరికీ ఉగాది పచ్చడి ప్రసాదాలను పంపిణీ చేసి శ్రీ క్రోధి నామ సంవత్సర, తెలుగునూతన సంవత్సరమైన ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ చైర్మన్ కొర్లకుంట గురునాథరెడ్డి, కమిటీ సభ్యులు,తిరుపతి సంకల్ప హాస్పిటల్ బండ్ల సోమేశ్వర్, సమరసత సేవ ఫౌండేషన్ తిరుపతి జిల్లా కో కన్వీనర్ దామోదర రెడ్డి, రేఖల చేను యూత్, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కలిసి పని చేద్దాం..విజయం సాధిద్దాం

### చిట్టమూరులో పలువురు నాయకులతో ఆత్మీయ సమావేశం

**చిట్టమూరు మేజర్ న్యూస్:** వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి విజయం సాధిద్దామని ఆ పార్టీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. మంగళవారం చిట్టమూరు మండలంలోని పలు పంచాయతీల పరిధిలోని నాయకులను కలుసుకుని ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని యాకసిరి చెంగాలమ్మ మాను వద్ద పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి,చెంగాలమ్మకు ప్రత్యేక పూజలు చేపట్టి,కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం ఉగాది పర్వదినం సందర్భంగా మల్లాం స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించు కున్నారు.మల్లాంలోని దువ్వూరు శేషరెడ్డి,చెన్నారెడ్డి బాబురెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి,చిల్లకూరు కోదండరామి రెడ్డి,స్థానిక నాయకులు పలువురిని ఇంటింటికి వెళ్లి కలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి వైయస్సార్సీపి విజయానికి పని చేద్దామని అభ్యర్థించారు. వ్యాపారాలు,వ్యసనాలు లేని తనకు మీతోనే,మీలో ఒకడిగా ఉంటూ ప్రజా సమస్యలు, సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. సేవ చేసే భాగ్యం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రాబోవు 35 రోజుల కష్టం మీదనే మనందరి భవిష్యత్ ఆధారపడి ఉందని, వైఎస్సార్ సీపీని మరోసారి అధికారంలోకి తీసుకు వచ్చేందుకు అందరం సమష్టిగా పని చేద్దామన్నారు. ప్రజా సేవకుడిగా అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామిరెడ్డి కస్తూరిరెడ్డి, చింతంరెడ్డి కృష్ణమోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్,దువ్వూరు సురేంద్ర రెడ్డి,కరుణాకర్ రెడ్డి, సన్నారెడ్డి జగదీష్ రెడ్డి,మారంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,వాకాటి అశ్విన్ రెడ్డి,లోకేష్ రెడ్డి,అనిల్ రెడ్డి, మండలంలోని నాయకుల పలువురు పాల్గొన్నారు.



## 300 మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు

**సోమల,మేజర్ న్యూస్:** మండలంలోని నంజంపేట గ్రామంలోని 300 మంది ముస్లింలకు తిరుపతిలోని శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ సూర్య సేన్ 25వేల రూపాయల నగదు ఖర్చు చేసి 300 మంది ముస్లింలకు ఇఫ్తార్ విందును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు మిత్రులు మంగళవారం నంజంపేట గ్రామానికి వచ్చి 300 ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం కఠిన ఉపవాసం ఉంటూ ముస్లింలు రంజాన్ మాసంలో తమ భక్తిని చాటుకుంటారని అలాంటి మాసంలో వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.



## టీడీపీ నాయకులది చెత్త రాజకీయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత కారణంగా ప్రమాదవశాత్తు మునిసిపల్ డంపింగ్ యార్డ్ లో సంభవించిన అగ్ని ప్రమాదంపై తెలుగుదేశం పార్టీ నాయకులు చెత్త రాజకీయాలు చేయడం తగదని వైఎస్ఆర్ సీపీ కార్పొరేటర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జ్ఞానజగదీష్, చిత్తూరు జిల్లా మాజీ వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు గాయత్రి దేవి మంగళవారం స్థానిక చిత్తూరు వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని స్థానిక 47 డివిజన్ కు చెందిన హౌసింగ్ కాలనీ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌లో సోమవారం ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదం ను వెంటనే మున్సిపల్ కమిషనర్ స్థానిక కార్పొరేటర్ వైసిపి నాయకులు స్థానిక ప్రజలు స్పందించడంతో పెద్ద ప్రమాదం నుండి మంటలను అదుపు చేయడం జరిగింది అన్నారు. సహాయక చర్యలో భాగంగా స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. వెంటనే చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం సీ విజయనంద రెడ్డి స్పందించి వారికి కావలసిన ఏర్పాట్లు చేసి సహాయ సహకారాలు అందించడంతో పెనుముప్పు తప్పిందన్నారు. అదేవిధంగా ఫైర్ ఇంజనులతో, ట్యాంకర్లతో శ్రమించి మంటలను అదుపులోకి చేయడం జరిగింది అన్నారు. డంపింగ్ యార్డ్ను సుదూర ప్రాంతానికి తరలించాలని ఎంసి విజయానంద రెడ్డి గత ఆరు నెలల గా తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. గత రెండు నెలలకు క్రితం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో డంపింగ్ యార్డ్ను తరలిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ తెలుగుదేశం నాయకులు ప్రమాదం జరిగిన మంటలు అదుపు చేసిన తర్వాత వచ్చి ఫోటోలకు దిగడం సరికాదన్నారు. వైయస్సార్ సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మునిసిపల్ డంపింగ్ యార్డ్ను తక్షణమే తరలిస్తామని హామీ ఇచ్చారు. మీడియా సమావేశంలో వైసిపి నాయకులు పులి కంటి గోపి, ఆర్యవైశ్య నాయకులు ద్వారకనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ కార్యాలయంలో ఉగాది వేడుకలు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉగాది సంబరాలను మంగళవారం ఉదయం 11 గంటలకు నుండి 12 మధ్య పంచాంగ శ్రవణం చదివి నాయకులకు, కార్యకర్తలకు 24 వ సంవత్సర కాలంలో వర్షం సంభవించు పరిస్థితులు, జరగబోయే ఎన్నికలలో చంద్రబాబు తప్పక విజయం సాధిస్తారని తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అవుతారని, సుఖ సంతోషాలతో ఉండాలని చెప్పారు. ఉగాది సందర్భంగా ఉగాది పచ్చడి, పంచామృతం, కానిపాక వినాయక స్వామి ప్రసాదం అందరికీ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి.ఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి సురేంద్ర కుమార్, చిత్తూరు జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అరుణ, తెలుగుదేశం పార్టీ నాయకులు సీఎం టీ. త్యాగరాజ న్, వెంకటేష్ యాదవ్, రాజశేఖర్, ఆనంద్, శేషాద్రి నాయుడు, శంకర్, శివ, మూర్తి, కృష్ణమూర్తి, రనియమ్మ, వరలక్ష్మి, అను, సబితా, కుమార్, మధు, వినోద్, మురళి, రెడ్డెప్ప, రాధాకృష్ణ, ధరణి. ఆర్ముగం, కార్యాలయం మేనేజర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఉగాది సంబరాలు నిర్వహిస్తున్న నాయకులు



## ఈ ఏడాదంతా శుభం జరగాలి

### - ఉగాది వేడుకలల్లో "పులివర్తి నాని"

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** క్రోధి నామ సంవత్సరంలో అంతా శుభం జరుగుతుందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఉగాది అమావాస్య పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పులివర్తి నాని వేడుకల్లో పాల్గొని పచ్చడి స్వీకరించి ఉగాది పచ్చడి వలె జీవితం కూడా షడ్రుచుల మాదిరిగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాతు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో స్థానిక ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. మంగళవారం ఎన్నికల అధికారి గుర్తించిన సమస్యాత్మక గ్రామాలు అనుపల్లి, గోకులాపురం, నెమలగుంటపల్లి, నూదిగుంటపల్లి, బొప్పరాజు పల్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. జరగబోవు సార్వత్రిక ఎన్నికలు ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చునని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. మండలంలో సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరగాలని, ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ పోలీస్ కవాతు కార్యక్రమంలో ఏఎస్ఐ శేఖర్ రెడ్డి, సురేషు, ధన, త్యాగ, రమణ, యోబు, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీలక్షమమ్మ కాలనీలో వెలసి వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఓనం సాయిబాబా స్వామి సూర్యోదయాన స్వామివారికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఈతకెళ్లి యువకుడి మృతి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సరదాగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. సరదానే తన ప్రాణాలను తీస్తుంది అనుకోలేదు. ఈత కొట్టుతూ ఓ యువకుడు మృతి చెందిన ఘటన చంద్రగిరిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి పట్టణం కావమ్మ గుడి వీధిలో నివాసం ఉంటున్న కామేశ్వర రావు కుమారుడు జయంత్ శర్మ (25) మంగళవారం మధ్యాహ్నం దోర్నకంబాల పంచాయతీకి చెందిన మొండికాలవ సమీపంలో ఓ బావికి ఈతకు వెళ్ళాడు. బాలుడు మృతి చెందాడు. ఈతకు 6 మంది స్నేహితులతో కలిసి వెళ్లగా అందరూ బావిలో నుండి పైకి లాగా జయంతి శర్మ మాత్రం బావిలో నుంచి బయటకు రాకపోవడంతో స్నేహితులు ఆందోళన చెందారు. వారంతా బావిలో వెతికి మృతదేహాన్ని బయటకు తీసుకుని వచ్చారు. చంద్రగిరి పోలీసులకు సమాచారం తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అత్యవసర చికిత్స నిమిత్తం చంద్రగిరి ప్రభుత్వ ఏరియా హాస్పటల్‌కు తరలించారు. మృతుని పరీక్షించిన డాక్టర్లు అప్పటికే జయంత్ శర్మ మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజీకి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# సంస్కృతి వర్సిటీలో ఘనంగా ఉగాది వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మంగళవారం ఘనంగా శ్రీక్రోధి నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి పాల్గొని పూజలు హెూమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ నూతన సంవత్సరంలో విద్యను చక్కగా అభ్యసించి ముందుకు సాగాలన్నారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉద్యోగులు అందరూ కష్టపడి విశ్వవిద్యాలయం అభివృద్ధి కొరకు అహర్నిశం కృషి చేయాలని ఆకాంక్షించారు. అందరకి ఆ స్వామి వారు ఆనందాలతో, సుఖసంతోషాలతో నింపాలని కోరారు. ఈ సందర్భంగా అందరికీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చెలికాని అన్నారావు సభాభవనంలో విశ్వవిద్యాలయం పరీక్షా నియంత్రికులు డాక్టర్ సాంబశివమూర్తి ఆధ్వర్యంలో పంచాంగం శ్రవణం చేశారు. ఈ సంవత్సరంలో వచ్చే శుభా విషయాలన్నీ కూడా పంచాంగ శ్రవణం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రోక్టర్ సత్యనారాయణ ఆచార్య, చీఫ్ వార్డెన్ ప్రొ.పి. వెంకట్రావు, కార్యక్రమ కోఆర్డినేటర్ డా.పి.టి.జి రంగరామానుజాచార్యులు, అడిషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ వై విజయలక్ష్మి, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.



# విశిష్ట బ్రాహ్మణులకు "ఉగాది" పురస్కారాలు

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీ క్రోధినామ సంవత్సర "ఉగాది" పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక వరదరాజనగర్ లోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు శ్రీ కపిలేశ్వర పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో విశిష్ట బ్రాహ్మణులకు ఉగాది పురస్కారాలు అందజేసే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సురభి సోమశేఖర్ వ్యవహరించారు. కార్యక్రమంలో మొదటగా శ్రీ కపిలేశ్వర పురోహిత సేవా సంఘం అధికార ప్రతినిధి గుండాకరం విజయభాస్కర్ శర్మను సంఘ సభ్యులందరూ దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం విశిష్ట బ్రాహ్మణులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేషశైలేంద్ర శర్మ,ఆత్మీయ అతిథిగా గౌరవ సలహాదారు సంస్కార్ ఫౌండేషన్ నిర్వాహకులు రాజేష్ శర్మ హాజరయ్యారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అన్నదానం అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పారా విజయకుమార్, పద్మనాభం, నరహరి, గౌతమ్ శర్మ,హరి హేమంత్,అలాగే వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన బ్రాహ్మణ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముస్లింలకు ఇఫ్తార్ విందు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలో ఉన్న ముస్లిం సోదరులకు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి ఇఫ్తార్ విందు ఇచ్చారు. పవిత్ర మాసం రంజాన్ నెలరోజులపాటు ఉపవాస దీక్ష నిర్వహించిన సందర్భంగా మంగళవారం సాయంత్రం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, విపీలతా బాలాజీ, ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి హమీద్ ఖాన్, మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ,, కృష్ణాపురం జలాశయం మాజీ అధ్యక్షులు చెందురాజు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




# పేద ముస్లింలకు రంజాన్ తోఫా

**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కోట పట్టణంలో ఎస్‌కేబి చికెన్ సెంటర్ ఆవరణలో గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ జలీల్ అహ్మద్ నేతృత్వంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఒక్కో ముస్లింకు 700 రూపాయల విలువ చేసే 600 కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఫౌండేషన్ ద్వారా ముస్లిం మైనారిటీలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జలీల్ అహ్మద్, షేక్ సంషుద్దీన్, నాయబ్ రసూల్, నౌషాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో పలువురి చేరిక


వైయస్సార్ పార్టీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం రాజులకండ్రిగ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన రామకృష్ణ రాజు, ఉదయ్ కుమార్ రాజు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గున్నేరి కిషోర్ రెడ్డి సర్పంచ్ చంగల్ రాజు, మని రాజు, జనార్దన్ రాజు, చెంగముని రాజు, ఏర్పేడు సర్పంచ్ శివయ్య, సర్పంచ్ చింతలపాలెం బాల ప్రసాద్ యాదవ్, ముని రత్నా నాయుడు గోవిందవరం, హరి రెడ్డి మేర్లపాకు, హరి రాయల్ మోదుగులపాలెం, తదితరులు ఉన్నారు.

# పాణ్యం శ్రీనివాస శర్మకి స్వర్ణ కంకణం బహూకరణ

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మొగిలి గ్రామానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు పాణ్యం శ్రీనివాస శర్మకు ఉగాది జ్యోతిష్య సమ్మేళనంలో స్వర్ణ కంకణ బహూకరించారు. రాజమండ్రిలో విజ్ఞాన జ్యోతి జ్యోతిష్య విద్యాన సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన క్రోధి నామ ఉగాది జ్యోతిష్య సమ్మేళనంలో జాతక రాజయోగ, వివాహ పొంతన వైశిష్ట్యలపై సమ్మేళన రీత్యా జాతక దోషాలు, పరిహార ప్రక్రియలు విపులంగా విశదీకరించారు. పాణ్యం శ్రీనివాస శర్మ చేసిన సమ్మేళనం విశేషంగా ఆకట్టుకోవడంతో స్వర్ణకంకరణ బహూకరించి, ఘనంగా సత్కరించారు. ఈ స్వర్ణకంకరణ సత్కారాన్ని తన తల్లిదండ్రులకు, అవ్వ తాతలకు అంకితం ఇస్తున్నట్లు పాణ్యం శ్రీనివాస శర్మ తెలియజేశారు. ఈ అవార్డు వచ్చినందుకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.



# తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ గెలుపు తోనే అభివృద్ధి సాధ్యమని పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంఛార్జ్, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు రూరల్ మండలం రామ కృష్ణాపురం గ్రామపంచాయతీ గొల్లపల్లి హరిజనవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవయ్య మాట్లాడుతూ వైసీపీ పాలనతో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గాడిన పడాలంటే


ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంచార్జి మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనతో అభివృద్ధి ఆమడదూరంలో నిలించిందని, నగరి నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఇక్కడ వారికి ఉపాధి కల్పించే అమరరాజ వంటి సంస్థలు కూడా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని పేర్కొన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరికీ వివరించారు. ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు. మే 13వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాలి భానుప్రకాష్‌కి, ఎంపీ అభ్యర్థిగా దగ్గమళ్ల ప్రసాద్ రావుకి ఇద్దరికీ సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. టీడీపీ అందించబోయే పథకాల పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు డి.రవికుమార్, మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, ప్రధానకార్యదర్శి ఏ.బాలాజీ, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, మాజీ ఎంపీటీసీ కోట గజపతి, బూత్ ఇంఛార్జ్ భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు చిన్నబ్బ, ముని కృష్ణయ్య, ముని రామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి దళితవాడలో తెలుగుదేశం పార్టీలో నాగూరు, మురళి, మునెయ్య, చక్రపాణి, వెంకటముని, కస్తూరమ్మ, నాగభూషణమ్మ, రోశమ్మ, తిరుపాలమ్మ, రాణెమ్మ చేరారు.

# ఘనంగా మబ్బు దేవనారాయణ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. మంగళవారం రాయల్ నగర్‌లో జరిగిన వేడుకల్లో తిరుపతి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు పాల్గొని పుష్పగుచ్చాన్ని అందించి శాలువుతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఆయన మద్దతుదారులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. అలాగే కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట శంకర్ నారాయణ, నైనర్ మహేష్ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు పుట్టినరోజు



శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాగర్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉగాది పర్వదినాన్ని



పురస్కరించుకుని మంగళవారం కరకంబాడి రోడ్డులోని వినాయక సాగర్‌లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసంకల్ప వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ పండితులు సురేష్ స్వామి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేసి భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరములో కోపతాపాలు, ద్వేషాలు అధికంగా ఉంటాయని ప్రజలు జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను, ఎత్తుపల్లాలను అధిగమించి నిత్యం దైవ నామస్మరణతో ముందుకు పోవాలని సూచించారు. చైత్ర శుద్ధ పాడ్యమినాడు బ్రహ్మదేవుడు గ్రహాలను నక్షత్రాలను సూర్య మండలాన్ని భూమిని సృష్టించారని అందుకే ఈ రోజునే యుగానికి ప్రారంభం భావించి ఉగాదిగా మనం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొండే చెంగారెడ్డి, సభ్యులు గుండాల గోపీనాథ్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, డిపి ఆనంద్, టీచర్ తిరుమలయ్య, రాజశేఖర్, రాజు, సునీల్ పాల్గొన్నారు.

# ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణం లోని స్థానిక తపోవనం సమీపం నందు గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఐ ఎన్ టి ఎస్ ఓలో విజయం సాధించిన లెవెల్ టు లో ప్రతిభ చూపిన విద్యార్థులందరికీ సోమవారం ప్రశంసాపత్రాలను, మెరిట్ సర్టిఫికేట్లను పద్మావతి మహిళా యూనివర్శిటి ప్రొఫెసర్ డా బి. కిషోర్ పద్మావతి చేతులు మీదుగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజియం సురేష్ ఆద్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ ఈ 2023-2024 విద్యా సంవత్సరమునకు గాను, శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టాలెంట్ పరీక్షలలో చిత్తూరు ఫస్ట్ బ్రాంచి లో 281 మంది ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని తెలియజేశారు. మొదటి విజేత 7వ తరగతి చదువుతున్ని హిమాన్లుకు ల్యాబ్ టాప్ గోల్డేమెడతను, ప్రశంసాపత్రాన్ని అందించి అభినందించారు. రెండవ విజేత 3వ తరగతి చదువుతున్న కే జే కుష్మిత కు శ్రీ చైతన్య టోన్నా పాడశాల రోజనల్ ఇన్ చార్జ్ చక్రధర్ గోత్ మెడల్, మెరిట్ సర్టిఫికేట్లుతో మెమెంటో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పెన్నీ పాఠశాల సాగరిక మాట్లాడుతూ స్పెషల్ ప్రైజ్ లు 02, కల్టివేషన్ ప్రైజలు 25, గోల్డ్ మెడల్స్ 87, మెరిట్ సర్టిఫికేట్లు 194 వచ్చాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో పాఠశాల అకడమికే జైన్ ఇచ్చేంత్ ,బ్యాచ్ ఇన్ చార్జ్ సంజీవి , ప్రైమరీ ఇన్ చార్జ్ దివ్య, ఏ ఓ రమేష్, ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు.


ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న పద్మావతి మహిళా యూనివర్శిటి ప్రొఫెసర్ డా బి. కిషోర్ పద్మావతి

# తిరుచి వాహనంపై ఊరేగిన వేణుగోపాలుడు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభా మ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో తెలుగు సంవత్సరాది పురస్కరించుకొని ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ మేల్కొల్పి, శుద్ధి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, మొదటి గంట, సర్వదర్శనం, ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు ,తేనె, చందనం, హరిద్రవం, పసుపు, కూడిన తిరుమంజం నిర్వహించి ఉచ్చర్ల సమర్పించారు. సర్వదర్శనం, మధ్యాహ్నం ఆలయం వద్ద గుంటూరుకు చెందిన శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద ఉత్సవర్ల సమర్పణ, వేద పండితుల నడుమ ఉగాది ఆస్థానం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులు తిరుచి వాహనంపై సర్వాంగ సుందరంగా అలంకరించుకొని పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని ఆలయాల్లో తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా భక్తులు ఆలయాల కిటికీటిలాడాయి, గ్రామ దేవత బంగారం ఆలయం, ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయం, సాయిబాబా ఆలయం, శివాలయాలు, ఆలయాల్లో భక్తులు స్వామి అమ్మవారు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీఏఈఓ పార్థసారథి, ఆలయ అధికారి కుమార్, అన్నదాత దాత చక్రవర్తి భక్తులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం

**– తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల బృందమ్మ**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కంచన పల్లి గ్రామం నందు యస్ సి ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బొజ్జల బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ యస్ సి లు తెలుగుదేశం ప్రభుత్వంలో గౌరవంగా ఉండేవారని, గోపాలన్న యస్ సి లను శ్రీకాళహస్తి లో ఉన్నత స్థానం కల్పించరని గుర్తుచేశారు. మహిళలకు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం లో ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, చదువుకునే ప్రతి పిల్లలకు 15000 రూపాయలు సంవత్సరానికి ఇస్తామని తెలిపారు. యస్ సి లకు, ఎస్టీ లకు,బి సి లకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికలలో గోపాలన్న ఆశయ సాధన కోసం యస్ సి ల స్వేచ్ఛ కోసం టీడీపీ –జనసేన –బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అయిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించగలరని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు,క్లస్టర్ ఇంచార్జి గాలి చలపతి నాయుడు, యూనిట్ ఇంచార్జి బాలాజీ రెడ్డి,మాజీ జడ్పీటీసీ వెంకటాచలం,యస్ సి సెల్ అధ్యక్షులు సునీల్ కుమార్, కొన్నలి రమేష్,మోహన్, చంద్రప్రకాష్,జయచంద్ర నాయుడు, రామానాయుడు, భాస్కరయ్య,భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, వీరాస్వామి, గురవయ్య,వెంకటేష్, గిరిబాబు,వెంకట సుబ్బయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మార్పు కోసం జనసేనకు ఓటు వేసి గెలిపించండి

**- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యువత అనుకుంటే సాధించ లేనిది ఏదీ లేదని, మార్పు కోసం రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలుగుదేశం, బిజేపీ బలపరుస్తున్న జనసేన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో నూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం తారకరామా స్టేడియంలో వాకింగ్ చేస్తున్న వాకర్స్‌తో కలసి నడుస్తూ ప్రచారం నిర్వహించారు. వాకర్స్ తో పాటు సీనియర్ అథ్లెట్లు, సమ్మర్ కోచింగ్ కు వచ్చిన విద్యార్థులకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మైదానంలో క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. పొత్తుల్లో భాగంగా జనసేనకి తిరుపతిలో పోటీ చేసే అవకాశం దక్కిందని ఓటర్లకి వివరించారు. కావున సైకిల్ గుర్తు స్థానంలో జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులు, యువత కోసం క్రీడా మైదానాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, ఇనుకొండ సుబ్రమణ్యం, సింగంశెట్టి సుబ్బరామయ్య , 23వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ కుమార్, కోటేశ్వర రావు, 22వ డివిజన్ అధ్యక్షులు బాల, 24వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మేడికుర్తి విశ్వనాథం, రాజారామ్, తెలుగు యువత ఆనంద్ గౌడ్, పెరుమాళ్ మధు, బిజెపి నాయకులు వరప్రసాద్, జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రమేష్ బాబు, కూరపాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి విశేష పూజలు

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కలవకొండ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా ఉభయ దాతలు చింతవరం కొత్తపాలెం గ్రామానికి చెందిన దర్శి దుర్గాఅశోక్ కుమార్, సౌమ్య దంపతుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పంచాంగ శ్రవణం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు దర్శి సుబ్రహ్మణ్యం, సరస్వతి, జాలరి గోపాల్, పైడా వేణుగోపాల్, భక్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి విజయశ్రీ గెలుపే లక్ష్యం..



**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ తెదేపా, బిజెపి, జనసేన అభ్యర్థిని నెలవల విజయశ్రీ విజయం వైపు పార్టీ నాయకులు కదం తొక్కుతున్నారు. మంగళవారం దొరవారి సత్రం మండల పరిధిలోని నెమలిమిట్ట అగ్రహారం, అక్కర పాక, కృష్ణాపురం, పోలిరెడ్డిపాలెం, గొల్లపాలెం, ముత్తరాశిపాలెం,కల్లూరు, కల్లూరు కండ్రిగ, గ్రామాల్లో అభ్యర్థి విజయశ్రీ ప్రచారం సాగించారు. ప్రచార రథంపై ఓటర్లకు అభివాదం చేస్తూ, ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే, రాష్ట్ర రాజధాని నిర్మాణం సాగాలంటే మనందరం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం బలపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకోవాలని, పోటీలో ఉన్న నా కుమార్తెను గెలిపించాలని ఓటర్లను కోరారు. దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అంటూ నెలవల అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులతోపాటు, సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మండల అధ్యక్షులు చిరంజీవి ప్రచార లో పాల్గొన్నారు. మండల పరిధిలోని తెలుగుదేశం నాయకులు అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఏకతాటిపై నిలిచారు. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాస్ నాయుడు, మాజీ ఎంపీపీ ఇట్టికుంట రత్నయ్య, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గోను జకరయ్య, ఏకొల్లు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, నాయకులు వంకా సుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్యయాదవ్, బట్ట శ్రీనివాసులు యాదవ్ ప్రసాద్ నాయుడు యాగాని ఆదిముని,జనసేన నాయకులు తాతంశెట్టి పెద్ద బాలాజీ, పొన్నగంటి సుబ్రహ్మణ్యం, పసల మోహన్ కిషోర్, తో పాటు అనేక మంది కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో సంఘీభావం తెలుపుతూ, నీ విజయమే మా లక్ష్యం... పార్టీకి కట్టుబడి పని చేయడమే మాశయం అన్న రీతిలో దొరవారిసత్రం మండలంలో అభ్యర్థిని విజయశ్రీ ప్రచారం సాగించారు.

# వైకాపా అసత్య ప్రచారాలు నమ్మవద్దు

**- చంద్రబాబు నాయుడు తోనే ముస్లింల అభివృద్ధి సాధ్యం**

**- మాజీ ఎమ్మెల్యే షాజహాన్**



**రామకుప్పం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మదనపల్లి మాజీ శాసనసభ్యులు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కుప్పం పరిశీలకుడు గాజులు ఖాదర్ బాషా పేర్కొన్నారు. మంగళవారం వారు రామకుప్పంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు చంద్రబాబు ఎప్పుడు అండగా ఉంటారని వారు తెలిపారు, ఎన్ని చట్టాలు చేసిన ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చంద్రబాబు చూసుకుంటారని, గతంలో ఎన్డీఏలో ఉన్నప్పటికీ టిడిపి ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫా, షాదీముబారక్, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం యువతకు విరివిగా సబ్సిడీ రుణాలు, మహిళలకు కుట్టు మిషన్లు, ఇమామ్, మౌజమ్ లకు జీతాలు ఇచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా షాదీ మహళ్ళు, కబరస్థాన్లకు మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసిన ఘనత కూడా టిడిపికే దక్కిందన్నారు, వీటన్నిటిని వైసీపీ అధికారంలోకి వచ్చాక తుంగలోకి తొక్కిందన్నారు, ముస్లింలకు అండగా నిలువకపోగా వైసీపీ నేతలు వారిపై దాడులకు పాల్పడుతూ హత్యలు చేయించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ముస్లింల ప్రాణమాన ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు, గత ఎన్నికలకు ముందు వైసీపీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ముస్లింలను మోసం చేసిందన్నారు, ఈ విషయాన్ని ప్రతి ముస్లిం గుర్తించి రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగు రీతిన బుద్ధి చెప్పాలన్నారు. ముస్లిం మైనార్టీలకు మేలు జరగాలన్నా, వారి పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలని కోరారు. కుప్పంలో చంద్రబాబు లక్ష మెజారిటీ లక్ష్య సాధనలో మైనారిటీలు కూడా భాగస్వాములు కావాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర తెదేపా కార్యదర్శి గోపీనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, ముఖ్య నేతలు సీతాపతి, రామకృష్ణప్ప, ప్రముఖ న్యాయవాది జితేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్, జిల్లా మైనార్టీ నాయకుడు సలాంసాబ్, కుప్పం ముఖ్య నేతలు సర్దార్, అన్సర్, జాకీర్, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్ రఫీ, వెంకటరమణ, అల్లి శ్రీను, మైనార్టీ ముఖ్య నేతలు ఆదిల్ బాషా, ఎస్బి అనీఫ్ సాబ్, నీవుబాషా, ఆఫీస్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



# చెరుకు రసం పంపిణీ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఉగాది క్రోధినామ సంవత్సరం చైత్రమాసం శుక్లపాడ్యమి రోజున చౌడేపల్లి బస్టాండ్ నందు ఉచితంగా చెరుకు రసం పంపిణీ చేశారు. మండలంతో పాటుగా ఆరుమండలాల్లో చెరుకు రసాన్ని ఉచితంగా పంచుతున్న యువకులు. వారిని అడగ్గా పొంతనలేని సమాధానం చెబుతున్న నిర్వాహకులు, కొందరేమో భారత చైతన్య యువజన పార్టీ వారి నిర్వాకం అని, కొందరు ఏదో స్వచ్ఛంద సేవా సంస్థ అని అంటున్నారు. ఏది ఏమైనా దీనిపైన ఎన్నికల అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.స్వచ్ఛంద సేవా సంస్థ. సంస్థ పేరు, రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలి. బండి ముందర వారి బ్యానర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.ఎందుకంటే ఎన్నికల నియమావళి ఉన్నందువలన ఒకవేళ బిసివై గనుక చెరుకు రసం పంచుతున్నట్లైతే ఇది ఓటర్లను ప్రలోభ పెట్టడమే అవుతుంది కదా!ఈ విషయం ఆనోట–ఈ నోట పడి గ్రామమంతా వ్యాపించినది. కావున అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పాతజ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి

**- పూర్వవిద్యార్థుల ఆపూర్వ కలయిక**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల చిన్నేపల్లి ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థులు 2004వ సంవత్సరం పదవతరగతి విద్యార్థి విద్యార్థునులు అపూర్వ కలయిక జరిగింది. చిన్నతనంలో ఆడి పాడిన పాఠశాలలను గురించి నెమరు వేసుకుంటూ విద్యార్థులు ఆనందంగా గడిపారు .20 ఏళ్ల తర్వాత కలసిన నేస్తాలు ఒకచోట కూర్చుని పాత జ్ఞాపకాలతో పాటు ప్రస్తుతం ఎవరేమి చేస్తున్నారన్న విషయాలను గురించి చర్చించుకున్నారు .చదివిన పాఠశాలకి తమ వంతు సాయం చేయాలని ప్రణాళికను రూపొందించుకున్నారు. సహపంక్తి భోజనాలు చేస్తూ ముచ్చటించుకొన్నారు. ఈ కార్యక్రమంలో 2004 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయినాథునికి పూలాభిషేకం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఉగాది పర్వదినం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని అగ్రహారం పేట సాయిబాబా మందిరంలో మంగళవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 కేజీలు గల 37 రకాల పుష్పాలతో సాయిబాబాకు పాలాభిషేకం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు సహాయ సహకారాలతో గత ఏడేళ్లుగా అగ్రహార పేట సాయిబాబా మందిరంలో సాయిబాబాకు పూలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూనాటి తిరుమల నాయుడు,దాసరి ప్రభాకర్ నాయుడు, ముత్యాల రెడ్డి, రాజాబాబు, శ్రీధర్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక నగరంలో మండుతున్న ఎండల నుంచి శ్రీవారి దర్శనానికి నడిచి వెళ్లే భక్తులకు స్థానిక పాదచారులకు, కొనుగోలు దారులకు ఉపశమనం కల్పించాలన్న సహృదయంతో శుభమస్తు షాపింగ్ మాల్ కాంచీపురం, పెరుమాళ్ సిల్క్స్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం వి.వి.మహల్ రోడ్ శుభమస్తు షాపింగ్ మాల్ వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని కాంగ్రెస్ నేత నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదచారులకు, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బయ్యా వెంకట రమణయ్య, సరోజమ్మ మెమోరియల్ శుభమస్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రం పాలచారులకు, శ్రీవారి భక్తులకు దహార్తికి ఎంతో ఉపయోగకరంగా వుంటుందని తెలిపారు. అలానే ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఅనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు దన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శుభమస్తు షాపింగ్ మాల్ మేనేజరు మునిశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేస్తున్న నవీన్ కుమార్ రెడ్డి, మునిశంకర్

# టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా ఉగాది పండుగ సంబరాలు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ సంబరాల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు ఉగాది పచ్చడి, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు మీడియాతో మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా లోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు

# కొత్త సంవత్సరం విజయం వరించాలి

**- ఎమ్మెల్యే చెవిరెడ్డి, మోహిత్ రెడ్డిలకు**
**శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, కార్యకర్తలు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఒంగోలు పార్లమెంట్ సభ్యులుగా బరిలో నిలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు నూతన తెలుగు సంవత్సరం ఉగాది పర్వదినం కలసి రావాలని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం వరించాలని ఆకాంక్షిస్తూ పుష్ప గుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళ వారం తుమ్మల గుంటలోని చెవిరెడ్డి ఇంటికి చేరుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టడం, పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చిన వారందరికీ ఉగాది పచ్చడి పంపిణీ చేసి అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు.

# భక్తులకు అన్నదానం

**నాయుడుపేట మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ శరవణ భవ మల్లికాంబ ఆశ్రమం నిర్వాహకులు ప్రతి సంవత్సరం పండుగ రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరములుగా చేస్తూఉన్నారు. అందులో భాగంగా మంగళవారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని నాయుడుపేట బస్టాండ్ ప్రాంతంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టురు కిషోర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ లచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు కార్యక్రమ నిర్వాహకులు అమాస రాం నారాయణ, అమాస మల్లికార్జున్, చెన్నారెడ్డి సుబ్బారెడ్డి, పసల చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధి జరగాలంటే కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

**నగరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి**

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని నగరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నగరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నగరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. బిజెపి వ్యవస్థలను దుర్వినియోగం చేసిన పార్టీ, బహుశా భారత దేశ చరిత్రలో ఇంకో పార్టీ లేదు అని ఏద్దేవా చేసారు. నియంత , నిరంకుశత్వం కి భారతదేశం లో అర్థం చెప్పిన వాడు నరేంద్ర మోడీ నే,16 లక్షల కుంభకోణం బ్యాంకు ల చేత చేయించింది మోడీ నే, పేదలకు కాకుండా ధనవంతులకు 16 లక్షల కోట్ల రుణ మాఫీ అంటే అది ఖచ్చితంగా భారత దేశంలో అతి పెద్ద కుంభకోణం ఇదే అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తుంది. కావున ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కూడా రాబోయే ఎలక్షన్లో ఒక సైనికుడిలా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఢిల్లీ,డీసీసీ జనరల్ సెక్రెటరీ దేశయ్య,చిరంజీవి రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అల్లా పిచ్చి,నగిరి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుమార్,రూరల్ బ్యాంక్ మాజీ ప్రెసిడెంట్ నాగేశ్వరావు, సుబ్రహ్మణ్యరెడ్డి, శివ,సభాపతి రెడ్డి, భీమారెడ్డి, విజయ్, రమేష్, అల్లావుద్దీన్, సుందరం, అరుణగిరి, శివలింగం, ఆరుముగం, మోహన్, కృష్ణన్, హరిబాబు, రాజేష్, జయకుమార్, గోవిందరాజులు, ఊరప్పన్, దివాకర్ , గుణ, వెంకటేష్, మహేష్, సతీష్, బాబు, పజిల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్‌రెడ్డి

# సంస్కృతి సాంప్రదాయాలతో ఉగాది నూతన సంవత్సర వేడుకలు

**కోట, మేజర్‌న్యూస్:** క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వ దినోత్సవం సందర్భంగా కోటలో వెలసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ఉగాది పచ్చడి తయారీ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కోటలోని ప్రతి ఇంటికి ఉగాది పచ్చడిని అందించాలనే కార్యక్రమాన్ని నాలుగు దశాబ్దాలకు పైగా నిరాటంకంగా కొనసాగడానికి పెద్దలు దాతలు సహకారమే ప్రధాన కారణం అన్నారు. యువత సహకారంతో పిల్లల తోడ్పడుతో ఉగాది పచ్చడికి పదార్థాల సేకరణ, ఉగాది పచ్చడి తయారు చేయడం, తయారుచేసిన ఉగాది పచ్చడి ప్రతి ఇంటికి పంపిణీ చేయడం వంటివి చేయగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ మానవాళి అందరూ సుఖ సంతోషాలతో, శాంతితో, పరిపూర్ణమైన ఆరోగ్యంతో, సంతోషంగా జీవించి వర్ధిల్లాలని భగవంతుని కోరుతున్నామని నిర్వాహకులు రాధాకృష్ణారెడ్డి తెలిపారు.





## సుగుణమ్మకు ఉగాది శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఉగాది పర్వతనాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మకు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సుగుణమ్మ నివాసానికి చేరుకొని పుష్పగుచ్ఛం అందించి శాలువుతో సత్కరించి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ, సీనియర్ నాయకులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రామ్మూర్తి రాయల్, కంద్ర లక్ష్మీపతి నాయుడు, జయ కుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో మహేష్ చేరిక

**పలమనేరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా జనరల్ సెక్రెటరీ మహేష్ మంగళవారం అమరనాథ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల కిషోర్ ఆచారి, తెలుగు యువత నాయకులు భరత్, తులసి,కిరణ్,మోహన్,దుర్గ, నయాజ్ తదితరులు ఉన్నారు.



## ముద్ది కుప్పంలో పేకాటరాయలు అరెస్టు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** మండలంలోని ముద్దుగుప్పం వద్ద పేకాటరాయులపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు ఈ దాడిలో ఆరుగురు అరెస్ట్ చేయడం జరిగింది. ఎస్సై రాజ కుల్లాయప్ప కథనం మేరకు దిగువ ముదికుప్పం గ్రామం దగ్గరలో కాలి స్థలంలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందిందని ఈ సమాచారంతోనే పేకాట స్థావరాలు పై మెరుపు దాడి నిర్వహించమన్నారు. ఈ దాడిలో దిగువ ముద్దుగుప్పం గ్రామానికి చెందిన 6 మంది ని అరెస్టు చేసి వారి వద్ద నుండి 4200– రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు

# పార్కింగ్ పేరుతో భక్తులను వేధిస్తున్న విజిలెన్స్!

**- అలిపిరి పాదాల మండపం వద్ద విజిలెన్స్ సిబ్బంది ఆగడాలు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** పార్కింగ్ పేరుతో స్థానిక భక్తులను విజిలెన్స్ సిబ్బంది వేధింపులకు గురి చేస్తున్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా స్థానికులు అలిపిరి పాదాలు మండపం వద్ద స్వామివారిని దర్శించుకునేందుకు వందల సంఖ్యలో భక్తులు వెళుతుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం అలిపిరి పాదాల మండపం వద్ద శ్రీవారిని దర్శించుకునేందుకు వెళ్లిన భక్తులకు విజిలెన్స్ సిబ్బంది చుక్కలు చూపించారు. వారికి అడ్డు చెప్పే వాళ్ళు లేకపోవడంతో ఆగడాలు ఎక్కువయ్యాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ప్రతి శనివారం ద్విచక్ర వాహనాలకు టిటిడి అనుమతితో పార్కింగ్ చేసుకుంటారు. కానీ నేడు ఉగాది పండుగ కావడంతో భక్తులు భారీ సంఖ్యలో ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు అచ్యుతాహం ప్రదర్శించి ద్విచక్ర వాహనాలు గరుడ సర్కిల్ అవతల పార్కింగ్ చేయాలని కొత్త రూల్స్ పెట్టడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భక్తులు రద్దీ సాధారణంగా ఉన్నప్పటికీ, ద్విచక్ర వాహనాలు పార్కింగ్ అవతల చేయాలంటూ అంటూ భక్తులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. పండుగా సందర్భంగా ఆలయానికి వెళ్లే ప్రశాంతత కూడా లేదని, శుభమా అని ఆలయాలకి వెళుతుంటే విజిలెన్స్ సిబ్బంది దురుసు ప్రవర్తనతో భక్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. తిరుపతి స్థానికులు, ఇతర ప్రాంతాలు నుంచి వచ్చే భక్తులు పట్ల చులకనగా, దురుసుగా ప్రవర్తిస్తున్న విజిలెన్స్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని, భక్తులు పట్ల సంయమనం పాటించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా టిటిడి ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సారించి, అలాగే చైర్మన్ కరుకర్ రెడ్డి చొరవ తీసుకొని విజిలెన్స్ సిబ్బంది దురుసు ప్రవర్తనను కట్టడి చేయాలని, అలాగే శ్వేత డైరెక్టర్ భూమన్ సుబ్రమణ్యం ప్రత్యేక దృష్టితో విజిలెన్స్ సిబ్బందికి భక్తులతో ఎలా ప్రవర్తించాలో శిక్షణ ఇప్పించాలని కోరారు.



# రేపు ఈద్గాలో రంజాన్ వేడుకలు

## రంజాన్ వేడుకలకు భూమన కుటుంబం చేయూత

**- ఉదయం 9:30 గంటలకు రంజాన్ ప్రార్థనలు ప్రారంభం**
**- ఈద్గా కమిటీ చైర్మన్ ఖాదర్ భాషా**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు గురువారం ఈద్గా మైదానంలో అత్యంత వేడుకగా రంజన్ ప్రార్థనలతో వేడుకలు చేసుకోనున్నట్లు ఈద్గా అధ్యక్షుడు ఎస్ ఖాదర్ బాషా, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

గత 40 ఏళ్లుగా రంజాన్ పర్వదినాస ఈద్గా మైదానంలో ముస్లింల సమూహిక ప్రార్థనలకు అవసరమైన మౌళిక వసతులను మున్సిపల్ కార్పొరేషన్ ఆనవాయితీగా కల్పించే వారని తెలిపారు. అయితే ఈ రంజాన్ వేళ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కార్పొరేషన్ వారు మౌళిక వసతులు కల్పించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో రంజాన్ సామూహిక ప్రార్ధనలకు అవసరమైన వసతులు ఏర్పాటు విషయమై ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి తమ కుటుంబం ద్వారా ముస్లింల రంజాన్ ప్రార్థనలకు ఈద్గా మైదానంలో అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు చొరవ చూపడం "మహద్భాగ్యమని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు ఖాదర్ భాషా

ముస్లింల పక్షపాతి అయిన భూమన కుటుంబం చేయూతతో యావత్ ముస్లిం సోదరులు ఈద్గా మైదానంలో సామూహిక రంజాన్ పవిత్ర ప్రార్ధనలు జరుపుకోనున్నట్లు తెలిపారు. రంజాన్ రోజైన గురువారం ఉదయం 9.30 గంటలకు ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్ధనలు ఆరంభమవుతాయని, ఈ ప్రార్థనలకు ముస్లిం సోదరులందరూ హాజరై అల్లా కృపకు పాత్రులు కావాలని కోరారు. రంజాన్ రోజున ఈద్గాలో ప్రార్ధనల కోసం ప్రతి ఏటా నిర్వహించే డిప్ పద్ధతి ద్వారా ఈ ఏడాది అమీనియా మసీద్ ఎంపికైందని, ఈమేరకు మసీద్ మత పెద్ద అబ్దుల్ రహమాన్ ప్రార్ధనలు చేపడతారని తెలిపారు. అలాగే ఎన్నికల వేళ రంజాన్ పర్వదినాన ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపే రాజకీయ నాయకులు ఉదయం 9 గంటలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేయాలని విజప్తి చేశారు. ఈ సమావేశంలో షాది మహల్ చైర్మెన్ అబ్దుల్ కపూర్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కాశీం చోటా భాయ్, ఏటీకే మాలిక్, నిషార్ చాంద్ బాషా పాల్గొన్నారు.

# శాఖాంబరిదేవీగా గంగమ్మ దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీక్రోధి నామ సంవత్సరం ఉగాది సందర్భంగా శ్రీతాతయ్యగంగమ్మ ఆలయంలో అమ్మవారు మంగళవారం శాఖాంబరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకంపూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో తాంబరి అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉగాది పర్వదినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పచ్చడి, ప్రసాదాలు వితరణ చేశారు. కాగా సాయంత్రం ఆలయంలో పంచాంగ శ్రవణం



చేపట్టారు. ఈకార్యక్రమంలో చైర్మన్ కట్టాగో పియాదవ్, టి.వెంకటేశ్వరరావు, ఎం.హరినాథ్ రెడ్డి, టి.రమణమ్మ, పి.ధనశేఖర్, వి.క్రిష్ణమ్మ, వి.గీత, ఎన్.భారతి, కె.మమత, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.